
DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, డిసెంబర్ 02, 2025



# తొలి భూ విజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం ప్రజలకు అంకితం

- విద్యార్థులకు ప్రత్యేక కోర్సులు ఏర్పాటు..
- పరిశోధనల్లో నైపుణ్యం పెంపొందించుకునేందుకు దోహదం
- చారిత్రాత్మక ఘట్టానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ
- రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి

2 లో

డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని మౌలిక సదుపాయాలు, విభాగాల ఏర్పాట్లు, ఆతిథ్య సదుపాయాలు, భద్రత, సభాస్థలి ఏర్పాట్లు, రవాణా నిర్వహణ వంటి అంశాలను శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. రేపు జరగనున్న ప్రారంభోత్సవం సందర్భంగా ఏ లోపం ఉండకుండా సమన్వయంతో పని చేయాలని సంబంధిత విభాగాలకు ఆయన ప్రత్యేక సూచనలు జారీ చేశారు. దేశంలోనే తొలి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా అవతరించబోయే ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యవేక్షణలో పూర్తయ్యాయి. రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ యూనివర్సిటీ అధికారికంగా ప్రజలకు అంకితం కానుంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ( డిడి9 వార్త )



# పంచాయతీ ఎన్నికలను పక్కాగా నిర్వహించాలి

- నోడల్ అధికారులు, పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి
- అన్ని శాఖలు సమన్వయం గా పనిచేయాలి
- సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి

9 లో

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీపీ

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
- సీపీ అంబర్ కిషోర్ ఝా

7 లో



# కూటమి అభ్యర్థి నామినేషన్ రద్దుపై ఆ పార్టీల ఆగ్రహం



- నామినేషన్ రద్దు అంతా మోసపూరితం అంటున్న నేతలు
- మూడుసార్లు పరిశీలించి సరిగా ఉందన్నారు.. ఆపై రద్దు చేశారు
- అధికారుల తీరుపై మూడు పార్టీల అభ్యంతరం
- అన్నీ పత్రాలు సమర్పించినా న్యాయం జరగలేదంటూ ఆరోపణలు
- న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని నాయకుల హెచ్చరిక
- అధికారుల తీరుపై ఆగ్రహం
- నామినేషన్ తిరస్కరణపై అనుమానాలు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు

9 లో

భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల మద్దతుతో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి హరిశ్చంద్ర నాయక్ నామినేషన్ రద్దుపై మూడు ప్రధాన పార్టీలు తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశాయి. అవసరమైన అన్ని పత్రాలు సమర్పించినా, అధికారులు ముందే 'అన్నీ సరిగా ఉన్నాయి' అని ధ్రువీకరించినా.. చివరి నిమిషం లో నామినేషన్‌ను తిరస్కరించడంపై నేతలు అనుమానా లు వ్యక్తం చేస్తున్నారు. ధికారులు కూడా మూడు విడతల్లో పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, ఎటువంటి లోపాలు లేవని, "పూర్తిగా సరి" అని స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. అయితే, రాత్రి 8 గంటల సమయంలో అకస్మాత్తుగా మైక్ ద్వారా హరి శ్చంద్ర నాయక్ నామినేషన్‌ను రద్దు చేసినట్లు ప్రకటించడంపై నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

- భద్రాచలం, (డిడి9 వార్త)

# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు కొత్తపల్లి విద్యార్థి ఎంపిక!

**దుమ్ముగూడెం, డిసెంబర్ 01 (డిడి9 వార్త)**

కొత్తగూడెంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో ఇటీవల ముగిసిన 53వ రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025 జిల్లా స్థాయి పోటీలలో సత్తా చాటిన పీఎం శ్రీ కొత్తపల్లి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుణ్యం నరసింహారావు సోమవారం వెల్లడించారు. నవంబర్ 25, 26, 27 తేదీల్లో కొత్తగూడెంలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో కొత్తపల్లి విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ముఖ్యంగా, 'వాటర్ కన్జర్వేషన్ అండ్ మేనేజ్మెంట్' (జల సంరక్షణ మరియు నిర్వహణ) విభాగంలో 9వ తరగతి విద్యార్థి శ్రీరామ్ తన అద్భుతమైన ప్రదర్శనతో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుని, రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారు.



అలాగే, 'సస్టైనబుల్ అగ్రికల్చర్' (సుస్థిర వ్యవసాయం) విభాగంలో 9వ తరగతి విద్యార్థి యశ్వంత్ సాయి కూడా ద్వితీయ బహుమతిని సాధించడం విశేషం.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన శ్రీరామ్‌ను, బహుమతి పొందిన యశ్వంత్ సాయిని సోమవారం నాడు పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా అభినందించారు. విద్యార్థులు ఈ విజయాన్ని సాధించడానికి గైడ్ టీచర్లుగా పనిచేసిన నాగేశ్వర రావు, ప్రతాప్ రామ్ దాస్, మరియు రజిత అందించిన స్ఫూర్తిదాయక సూచనలు, సలహాలు ఎంతో దోహదపడ్డాయని హెచ్‌ఎం నరసింహారావు ఈ సందర్భంగా కొనియాడారు.

ఈ అభినందన కార్యక్రమంలో పీడీ హరికృష్ణ, చెన్నారావుతో పాటు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో తొలి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం ప్రజలకు అంకితం

- **చారిత్రాత్మక ఘట్టానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ.**
- **ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో డిసెంబర్ 1 ( డిడి9 వార్త )**

డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని మౌలిక సదుపాయాలు, విభాగాల ఏర్పాట్లు, ఆతిథ్య సదుపాయాలు, భద్రత, సభాస్థలి ఏర్పాట్లు, రవాణా నిర్వహణ వంటి అంశాలను శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. రేపు జరగనున్న ప్రారంభోత్సవం సందర్భంగా ఏ లోపం ఉండకుండా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత విభాగాలకు ఆయన ప్రత్యేక సూచనలు జారీ చేశారు.

దేశంలోనే తొలి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా అవతరించబోయే ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యవేక్షణలో పూర్తయ్యాయి. రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ యూనివర్సిటీ అధికారికంగా ప్రజలకు అంకితం కానుంది. మౌలిక సదుపాయాలతో ప్రకాశవంతంగా తీర్చిదిద్దిన యూనివర్సిటీ ప్రాంగణం ప్రాంతీయ గౌరవాన్ని మరింత పెంచింది.

కొత్తగూడెం ప్రాంతం విస్తారంగా కలిగిన బొగ్గు గనులు, ఖనిజ వనరులు, భూమి అంతర్గత నిర్మాణాలకు సంబంధించిన విశిష్టతల నేపథ్యంలో, గతంలో స్థాపించబడిన మైనింగ్ ఇంజినీరింగ్ కాలేజీని ఆధునిక భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం. ఈ విద్యాసంస్థ ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులతో పాటు దేశమంతటా ఉన్న విద్యార్థులకు అత్యున్నత శాస్త్రీయ పరిశోధనా అవకాశాలను అందించనుంది.

జియాలజీ, జియోఫిజిక్స్, జియోకెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ వంటి కీలక విభాగాలతో కూడిన ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయబడుతున్నాయి. వీటి ద్వారా ఖనిజ అన్వేషణ, భూకంప శాస్త్రం, హైడ్రోజియాలజీ, జలవనరుల నిర్వహణ, విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో విద్యార్థులు ప్రామాణిక జ్ఞానం, ఆధునిక పరిశోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించనుంది.

కోల్ మైన్స్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం ప్రాంత ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భూకంప విశ్లేషణ, వరదల అధ్యయనం, భూగర్భ జలాల పరిశోధన, ఖనిజ సంపద అన్వేషణకు శాస్త్రీయ వేదికగా ఈ విశ్వవిద్యాలయం నిలవనుంది.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ

“భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం స్థాపన తెలంగాణ విద్యా రంగంలో చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. ఈ ప్రాంత భౌగోళిక ప్రత్యేకతలు, ఖనిజ సంపద, పర్యావరణ వైవిధ్యం భూవిజ్ఞాన రంగానికి అమూల్యమైన వనరు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్ తరాలకు శాస్త్రీయ ప్రపంచంలో కొత్త అవకాశాలను సృష్టిస్తుంది అని తెలిపారు. భూగర్భ జలాలు, ఖనిజ సంపద నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ వంటి కీలక రంగాలకు నిపుణులను తీర్చిదిద్దడంలో ఈ వర్సిటీ కేంద్ర పాత్ర పోషిస్తుంది అని అన్నారు.


డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ తెలంగాణ శాస్త్రీయ అభివృద్ధి ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని రాసే చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. రేపటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిశీలన లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు కారం గాంధీకి ఐటీడీఏ పీఓ బి. రాహుల్ ప్రశంసలు, సన్మానం

- **గిరిజన విద్యార్థుల్లో అద్భుతమైన నైపుణ్యాలు పెంపొందించిన ఎస్జీటీ**

**దుమ్ముగూడెం డిసెంబర్ 01 ( డిడి9 వార్త)**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న దుమ్ముగూడెం మండలం, కే. రేగుబల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని కే. గంగోలు జిపిఎస్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ సందర్భంగా అక్కడ విద్యా నేర్పిస్తున్న ఎస్ జి టి ఉపాధ్యాయుడు కారం గాంధీ ఉద్దీపకం వర్క్ బుక్ 2 లోని అంశాలు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో విద్యాబోధన చేసి విద్యార్థులు ప్రతి అంశంలో చదువు పరంగా నైపుణ్యాలు పెంచడంతో విద్యార్థులు అడిగిన ప్రతి ప్రశ్నకు భయపడకుండా సమాధానం చెప్పడంతో సంబంధిత ఉపాధ్యాయుడుని ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు తన చాంబర్లో ప్రత్యేకంగా ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్న సందర్భంలో లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ గ్రీటింగ్ లెటర్ ను ఉపాధ్యాయుడుకు అందించి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన చిన్నారుల విద్యాభ్యాసం పునాది నుండి బలపడడానికి ఉద్దీపకం వర్క్ బుక్ 01,02 రూపొందించి జిపిఎస్ పాఠశాలకు పంపడం జరిగిందని, వర్క్ బుక్ లోని పలు అంశాలు ఇంగ్లీషుకు సంబంధించిన పదాలు, నైపుణ్యాలు, అలాగే గణితంలోని చతుర్విధ ప్రక్రియలు, కూడికలు తీసివేతలు ప్రాక్టికల్గా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించడంతో పిల్లలు చాలా చక్కగా అర్థం చేసుకొని అడిగిన ప్రతి పదాన్ని సులువుగా చెప్పడంతో పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్న ఉపాధ్యాయుని సన్మానించడం జరిగిందని అన్నారు. అనంతరం ఉపాధ్యాయుడుని ప్రశంసిస్తూ చాలా సంతోషకరమైన విషయం, ఒక ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలల్లో పని చేస్తూ అదే ఒక సంవత్సరం క్రితమే బడిలో చేరి చదువుతున్న 16 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి మీరు చేస్తున్న కృషి చాలా అభినందనీయమైనదని, పిల్లలు ఆంగ్లము, గణితము మరియు తెలుగులో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారని, చతుర్విధ ప్రక్రియలను అవలీలగా చేస్తున్నారని, ఉద్దీపకము కార్యక్రమానికి అనుకున్న ఉద్దేశాన్ని చక్కగా ఆచరిస్తూ, అమలులో పెడుతూ, పిల్లల బంగారు భవితకు బాటలు వేస్తున్నందుకు మీకు నా ప్రశంసలు, ఉద్యోగంలో ఉన్నన్ని రోజులు గిరిజన చిన్నారులకు ఇలాగే కృషి చేస్తారని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. ఈ ఉపాధ్యాయుడుని ఆదర్శంగా తీసుకొని మిగతా జిపిఎస్ పాఠశాలలో పనిచేయుచున్న ఎస్జిటీలు ఉద్దీపకం వర్క్ బుక్ సక్రమంగా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలని తెలుపుతూ పిల్లల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచే ఉపాధ్యాయులను లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ గ్రీటింగ్ లెటర్ అందించి ప్రత్యేకంగా సత్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం ఎస్జిటి ఉపాధ్యాయుడు కారం గాంధీ మాట్లాడుతూ 2024వ సంవత్సరం ఆగస్టు మాసంలో ఆ పాఠశాలకి ఉపాధ్యాయుడుగా వెళ్ళానని, నేను వెళ్ళిన సమయంలో విద్యార్థుల యొక్క చదువు పరంగా పరిశీలిస్తే చాలా వెనుకబడి ఉండడంతో ముందుగా పిల్లల యొక్క తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి చదువు యొక్క ప్రాముఖ్యతను వారికి తెలియజేశానని, ప్రతి పిల్లవాడికి చదువు పట్ల మక్కువ కలిగేలా అవగాహన కల్పించి ఒక్కొక్కరిని సంబంధించిన పాఠాలు, లెక్కలు చెప్పేవాడినని దాంతో విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఏ సబ్జెక్టు చెప్పిన భయపడకుండా దానికి సంబంధించిన సమాధానాలు చెప్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ పాల్గొన్నారు.









# లక్ష్మీదేవిపేట బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిక

- **మంత్రి సీతక్క చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు ప్రకటన**

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

మంత్రి సీతక్క సమక్షంలో బిఆర్ఎస్ పార్టీనీ విడి కాంగ్రెస్ పార్టీలో వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామ బిఆర్ఎస్ నేతలు చేరారు. మంత్రి సీతక్క వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ కాసాని శ్రీనివాస్ మాజీ రామప్ప చైర్మన్ వీరగాని సాంబయ్య గోగు మల్లయ్య, మాజీ వార్డు సభ్యులు గుర్రం భాగ్య మాజీ వార్డు సభ్యులు మొడేం సమ్మయ్య, గడ్డం శ్రీనివాస్, విరగాని రమాదేవి, కందికొండ కిష్టయ్య, సుధాకర్. తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి, బొమ్మ కంటి రమేష్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ వెంబటి సదయ్య, మాజీ వార్డు సభ్యులు రంగిశెట్టి రవి, సీనియర్ మాజీ వార్డు సభ్యులు గాజేవేని ధనుంజయ, నాయకులు గాజర్ల సమ్మయ్య, నీలారపు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో – భగవద్గీత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**డిడి9వార్త/రామగుండం డిసెంబర్ 1:**

ఈరోజు గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో భగవద్గీత దినోత్సవంను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ దేవి ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం భక్తి, ధర్మం జ్ఞానం, విలువలతో నిండిపోయింది.ఈ సందర్భంగా విద్యార్థులు భగవద్గీత 6వ అధ్యాయాన్ని పూర్తిగా చదివి, శ్లోకాలను శుద్ధోచ్చరణతో పారాయణం చేశారు. శ్లోకాల భావం పిల్లలలో ధర్మబోధ, నియమం, ధైర్యం, నైతిక విలువలను పెంపొందించేలా మార్గనిర్దేశనం చేసింది.తెలుగు మేడం సృజన భగవద్గీతలోని ముఖ్య సారాంశాన్ని పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. శ్రీకృష్ణ భగవానుడు చెప్పిన సనాతన ధర్మం, మనిషి జీవితంలో కష్టాలను ఎలా ఎదుర్కోవాలి, ఎలా గుణాలను అలవర్చుకోవాలి, ఎలా ధర్మపథంలో నిలబడాలి అనే సందేశాలను సమగ్రంగా వివరించారు.పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక నిజ జీవితంలో జరిగిన ఒక ప్రేరణాత్మక కథ ద్వారా సనాతన ధర్మం అర్థం, దాని విలువ, మరియు పిల్లలు పాటించాల్సిన సత్యం, దయ, క్రమశిక్షణ, వినయం వంటి గుణాలను వివరించారు. పిల్లల్లో శ్లోకాలు నేర్చుకునే ఉత్సాహాన్ని అభినందిస్తూ "శ్లోకాలు నేర్చుకునే పిల్లలు.విలువలను ఆచరిస్తూ వెలుగులు నింపే పౌరులవుతారు.అనే సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని పర్వదినాన్ని విజయవంతంగా మార్చారు. భగవద్గీత బోధనలు విద్యార్థుల ఆత్మవిశ్వాసం, నైతికత, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో తోడ్పడతాయని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలియజేసింది.






# అయ్యప్ప స్వాముల ఇరుముడి మహా అన్నదానం

- **ఆధ్యాత్మికతతో పాటు పండుగ వాతావరణం**

**కరకగూడెం నవంబర్ 30 డిడి 9 వార్త:**

భద్రాద్రి జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామంలో సుమారు 50 మంది స్వాములు అయ్యప్ప మాల స్వీకరించారు 41 రోజుల దీక్ష అనంతరం గురుస్వాములు సలుగు బిక్షపతి స్వామి, అత్తే సారయ్య స్వామి, దాసరి బాబు స్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం పూర్తిచేసుకుని మహా అన్నదానం నిర్వహించారు గ్రామాలలోని అయ్యప్ప స్వాముల బంధువులు మరియు భక్తులతో ఊరిలో పండగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా బిక్షపతి గురుస్వామి పీఠాన్ని మరియు మహానదాన కార్యక్రమాన్ని స్వాములు మరియు దాతల సహకారంతో విజయవంతం చేశారు. గ్రామానికి చెందిన అత్తే విష్ణు స్వామి 18 సార్లు మాల వేసుకుని దీక్ష పూజ చేసిన సందర్భంగా గ్రామానికి చెందిన పెద్దలు కొమ్మ సత్యనారాయణ గారు ,అత్తే నాగేశ్వరరావు గారు ,అత్తే సత్యనారాయణ గారు, పసునూరి అంజయ్య గారు వెంకన్న గారు గురుస్వాములను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో స్వాములు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల స్థానిక రిజర్వేషన్ గల్లంతు చేసిన ప్రభుత్వాలు

- **ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సి కులాల ఓట్లే కీలకం**
- **ఏ డి ఎస్ ఎస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కోయల నర్సింహారావు**



**మంగపేట, డిసెంబర్ 01డీడీ 9వార్త**

ములుగు జిల్లా లో ఏజెన్సీ దళితుల సేవా సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ముందు ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు స్థానిక రిజర్వేషన్ గత ప్రభుత్వం తొలగించి జనరల్ లో కలిపింది. తిరిగి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ కులాల జనాభా పెరిగింది. ఎస్సీ రిజర్వేషన్ 20 శాతం పెంచాలని డిమాండ్ ను అమలు చేయాలని సంబంధిత రాష్ట్ర మంత్రులకు జిల్లా అధికారులకు ఎన్నో దపాలుగా ఏజెన్సీ జిల్లా లో దళిత సంఘులు విన్నపాలు చేసిన ఎంత మొత్తుకున్నా స్పందన కరువైందని జిల్లా కార్యదర్శి కోయల నర్సింహారావు ఆవేదన వ్యక్తం చేశారు. కంటి తోడుపు పథకాలతో కాలం గడుపుతున్న ప్రభుత్వాలకు తిరుగుబాటు చేయకపోతే ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని కోయాల నర్సింహారావు తెలియ జేశారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలవడానికి ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ కులాల ఓట్లే కీలకంగా మారాయని వారు అన్నారు.ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల అభివృద్ధి లేదని వారు విమర్శించారు.భారత రాజ్యాంగం కల్పించిన రాజకీయ రిజర్వేషన్ మేమెంతో మాకంత ప్రాతినిధ్యం కల్పించాలని రాజ్యాంగంలో పొందుపరిచిన.ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలను అభివృద్ధికి దూరం చేసే కుట్రను ఎస్సీ కులాలంతా మేలుకొని తిప్పి కొట్టాలని ఏజెన్సీ దళితుల సేవా సంఘం జిల్లా ప్రధాన కోయల నర్సింహారావు అన్నారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల రిజర్వేషన్ పై భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని పోరాటానికి అందరూ సంసిద్ధంగా ఉండాలని వారు తెలియజేశారు.

# దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి

- **చిలకమ్మా అక్క జ్ఞాపకాలు మరవలేనివి....**
- **బత్తినీ రాజు గౌడ్ మాజీ ఎంపీటీసీ మేడారం.**

**తాడ్వాయి ( డిసెంబర్ 01 డిడి 9 వార్త ) :-**

రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ సూచనల మేరకు...మేడారం గ్రామానికి చెందిన సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సాంబన్న (లేటు) , వెంకటేష్ గార్ల తల్లి సిద్ధావోయిన చిలకమ్మా ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి దశ దిన కర్మకు ఆర్థిక సహాయంగా 5000/ రూపాయలు అందించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.....

**చిలకమ్మా అక్కతో అనుబంధం మరువలేనిది...**

తన తమ్ముడిగా భావించినందుకు అక్క కు ప్రేమతో ...మానవత్వంతో చిలకమ్మా అక్క చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించి , వారి కుటుంబాన్ని పరామర్శించి , ఆర్థిక సహాయంగా 10000/ రూపాయలు అందించిన మేడారం మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్....... ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న , తదితర నాయకులు పాల్గొన్నారు.



# టిసిసి ఎగ్జామినేషన్ కోర్స్ కు దరఖాస్తుల స్వీకరణ

- పరీక్షల నియంత్రణ అధికారి వినోద్ కుమార్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జనవరి / ఫిబ్రవరి 2026 జరగబోయే టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ ఎగ్జామినేషన్(టి సి సి ) కు సంబంధించిన అప్లికేషన్ ఫామ్స్ డి ఈ ఓ ఆఫీస్, ములుగు వద్ద స్వీకరించడం జరుగుతుంది. డ్రాయింగ్ లోయర్ మరియు హైయర్, టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ లోయర్ మరియు హైయర్ గ్రేడ్లకు సంబంధించిన అభ్యర్థులు ఫైన్ లేకుండా డిసెంబర్ ఐదో తారీకు వరకు మరియు 50 రూపాయల ఫైన్ తో డిసెంబర్ 12 వరకు మరియు 75 రూపాయల ఫైన్ తో డిసెంబర్ 19 వరకు చెల్లించ వచ్చునని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి మరియు పరీక్షల నియంత్రణ అధికారి కే. వినోద్ కుమార్ తెలియజేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 1:**



రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ B. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్& డ్రైవ్ లో దొరికిన 8 మందిని, సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, శ్రీ వెంకటేష్ దుర్వ గారి ముందు హాజరుపరుచగా 7 గురికి 14,000/ రూపాయల జరిమానా విధించారు. ఒక వ్యక్తికి రెండవసారి పట్టుబడగా మూడు రోజుల జైలు శిక్ష విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.

# ఎయిడ్స్ దినోత్సవం సంధర్బంగా అవగాహన ర్యాలీ

**బోనకల్,డిసెంబర్ 1,(డీడీ9 వార్త):**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సంధర్బంగా మండల కేంద్రంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి భారీ ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా వ్యాక్సిన్ లాజిస్టిక్ మేనేజర్ రమణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని, ఈ వ్యాధి వ్యాప్తి, నివారణ పద్ధతులు చికిత్స లభ్యత గురించి వివరించారు.సరైన అవగాహన ద్వారానే ఎయిడ్స్ ను నియంత్రించ వచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ శ్రావంతి సూపర్‌వైజర్లు దానయ్య,స్వర్ణమూర్త, శోభ పీఎచ్సి సిబ్బంది,(మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌లు) ఏఎన్ఎం లు చురుకుగా పాల్గొన్నారు.









# సర్పంచ్ అభ్యర్థులకు సమస్యల సవాల్

- మల్లంపల్లిలో పేరుకుపోయిన సమస్యలు
- పరిష్కార దిశగా పనిచేసిన వారికే ప్రజల ఓటు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**




ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేసే వారికే తమ ఓటనీ గ్రామ ప్రజల అభిప్రాయపడుతున్నారు. గ్రామంలో కోతుల బెడద ప్రతి వాడకు ఇబ్బందికరంగా ఉందని, అది పూర్తిగా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. మండలం అయింది కానీ ఆస్థాయిలో ఆఫీసులు గానీ, స్టాఫ్ కానీ రాలేదనీ, మల్లంపల్లి మండలానికి పోలీస్ స్టేషన్ రాలేదనీ, నేషనల్ హైవే మల్లంపల్లి వరకు పూర్తిస్థాయిలో నిర్మాణం జరగలేదని, అన్ని ఆటం కాలే ఇరువైపులా 50 ఫీట్ల రోడ్డు సక్రమంగా లేదనీ కరెంటు పోల్లు నిర్మాణం జరగలేదనీ. ఎన్ హెచ్ హైవే నిర్మాణంలో ఒకవైపు ఇండ్లు కూలగొట్టినారు. రెండోవైపు కూలగొట్టలేదనీ, కాంట్రాక్టర్లు గానీ రాజకీయ నాయకులు రెండవ వైపు వాళ్లకు వత్తాసు పలుకుతున్నారనీ వారు ఆరోపిస్తున్నారు? రూల్ అందరికీ ఒకే విధంగా ఉండాలనీ మల్లంపల్లి గ్రామపంచాయతీ భూమి 16 గుంటలు ఆక్రమణ గురైంది కోర్టు తీర్పు వచ్చింది . దాని గురించి ఆలోచించే నాధుడు కరువైనాడు గెలిచిన వాళ్ళ పరిస్థితి ఎటువైపు? మన ఊరిలో బజార్లు వెడల్పుగా లేవు ఆక్రమణకు గురైతున్నాయని, సైడ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో లేదు. పంట పొలాలకు పోయే దార్ల విషయంలో కూడా ఇబ్బందిగా ఉందని, మల్లంపల్లి చెరువు కు తూము నుండి పారకం కాలువ ను పట్టించుకున్న నాధుడే లేడని, అసలు చెరువు మొత్తం పూడికతో నిండిపోయి నీటి స్టోరేజీ తక్కువగా అయిపోయిందని కెనాల్ నుండి చెరువుకు నీరు వచ్చే కాలువ పరిస్థితి దారుణంగా ఉందనీ రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎమ్మార్వో ఎంపీడీవో మొదలగు ఆఫీసులు ఎక్కడెక్కడ నిర్మాణం చేయాలి ? వాటికి సరైన స్థలాల గుర్తింపు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గీతా జయంతి సందర్భంగా..

- ఏటూరునాగారం రామాలయంలో ఘనంగా
- శ్రీ వేంకటేశ్వర స్వామి, అలివేలి మంగా, పద్మావతి కల్యాణ మహోత్సవం...

**ఏటూరునాగారం, డిసెంబర్ 1 (డి డి 9వార్త)**



ఏటూరునాగారం మండల కేంద్రంలో సోమవారం రామాలయం లో..శ్రీ వేంకటేశ్వర స్వామి, అలివేలు మంగా, పద్మావతి అమ్మవారి వారి కల్యాణ మహోత్సవం రామాలయం నిర్మించిన నూతన కల్యాణ మండపంలో అంగ రంగ వైభవంగా కమిటీ మరియు అర్చకులు ఎల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ, మణికంటశర్మ, హాయగ్రీవా చారి ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు.కల్యాణ మహోత్సవ కృతువు ను విచ్చేసిన భక్తులు వీక్షించి తిలకించారు. ఇట్టి కార్యక్రమానికి గ్రామ మహిళలు ప్రజలు,పెద్ద ఎత్తున హాజరయ్యారు.అనంతరం కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు భక్తులు సుమారు 2000 వేల మందికి పైగా కల్యాణ మహోత్సవం తిలకించి ఆశీస్సులు పొంది, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాకుల మర్రి శ్రీలత, లక్ష్మీ నర్సింహారావు,గుడ్ల శ్రీలత దేవేందర్, కుటుంబ సమేతంగా కల్యాణ మహోత్సవంకు హాజరయి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ అలువాల శ్రీనివాస్, తో పాటు కత్తెర శ్రీనివాస్, తాడూరి దీన బంధవా స్వామి ,గుంత రమేష్,నూక ప్రభాకర్,గంజి. రమేష్ అయ్యప్పస్వామి దేవాలయం చైర్మన్ బోలుసాని గౌరీ శంకర్, సాయిబాబా దేవాలయం చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, అయ్యప్ప గురు స్వాములు వసంత రమేష్, సిద్ధు,సమ్మయ్య, మైనర్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర ప్రేమలో విజయం

- ప్రజల నమ్మకంలో విజయం కోసం వెన్నెల పోరాటం.
- ఎల్కలపల్లిలో మార్పు పంథా.
- చదువుకుని ఉద్యోగం రాకపోయినా సమాజ సేవకే ముందుకొచ్చిన వడ్లకొండ వెన్నెల సర్పంచ్ పోటీలో.

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 1:**

ఎల్కలపల్లి గ్రామపంచాయతీలో ఈసారి సర్పంచ్ ఎన్నికలు కొత్త దారిలో సాగనున్నాయి. చదువుకుని మంచి ఉద్యోగం దొరకకపోవడంతో నిరుత్సాహపడకుండా, తిరిగి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ముందుకొచ్చిన వడ్లకొండ వెన్నెల సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగుతోంది..కులాంతర వివాహం చేసుకొని సామాజిక అవరోధాలను చెరిపేసిన వెన్నెల, చదువు ఉన్న యువత గ్రామానికి ఎలా తోడ్పడాలని ఆలోచించాలనే సందేశంతో రాజకీయ రంగంలో అడుగుపెట్టింది. నిరుద్యోగులు, మహిళలు, రైతుల సమస్యలన్నీ దగ్గరగా చూసిన వెన్నెల, ప్రజాప్రతినిధిగా గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలనే సంకల్పంతో ఈరోజు నామినేషన్ వేశారు..గ్రామంలో యువత, మహిళలు, విద్యావంతుల్లో వెన్నెలకి మంచి స్పందన కనిపిస్తోంది. స్వచ్ఛమైన రాజకీయాలకు ప్రతీకగా, అభిలాషలతో కాక అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వస్తున్న వెన్నెల అభ్యర్థిత్వంతో ఎల్కలపల్లిలో ఎన్నికల ప్రచారం మరింత రసవత్తరంగా మారింది.







# మీరాకీల్ అఫ్ మైండ్స్ మెడిటేషన్ ప్రోగ్రాం

- శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ లో.

**డిడి9వార్త/ రామగుండం డిసెంబర్ 1:**

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని సంజయ్ గాంధీ నగర్ లో గల శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ పాఠశాలలో ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "మిరాకిల్ ఆఫ్ మైండ్స్" మెడిటేషన్ ప్రోగ్రాం ఘనంగా జరిగింది. మెడిటేషన్ యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో వెంకట సాయి బృందం విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో కలిసి మెడిటేషన్ ప్రోగ్రాం ప్రాముఖ్యతను గురించి తెలుపుతూ, మెడిటేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిరాకిల్ ఆఫ్ మైండ్ లీడర్ వెంకట సాయి మాట్లాడుతూ 'మిరాకిల్ ఆఫ్ మైండ్'ను ప్రజల జీవితాల్లోకి తీసుకురావడానికి ఏదైనా చేయాలనే తపన మాలో ఉండేది. ఎందుకంటే, ఈ 7 నిమిషాల 'మిరాకిల్ ఆఫ్ మైండ్' ధ్యానంతో ప్రతి ఒక్కరి జీవితం పరివర్తన చెందడం మేము స్వయంగా చూశాము. ప్రజల జీవితాల్లోని ఈ పరివర్తనే, కాగజ్‌నగర్ నుండి హైదరాబాద్ వరకు 350+ కిలోమీటర్ల పాదయాత్రను చేపట్టేందుకు మాకు స్ఫూర్తినిచ్చింది. 15కు పైగా పట్టణాలను కలుపుకుంటూ సాగే ఈ యాత్రలో, మేము వీలైనంత ఎక్కువ మందిని కలిసి, వారిలో అవగాహన పెంచి, ప్రతీ ఒక్కరూ 'అంతర్ముఖులు' అవ్వడంలోని శక్తిని అనుభూతి చెందేలా స్ఫూర్తినివ్వాలనుకుంటున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ జోజి రెడ్డి మరియు డైరెక్టర్ అమిత్ రెడ్డి మాట్లాడుతూ మిరాకిల్ ఆఫ్ మైండ్ ఉద్యమంలో భాగంగా సద్గురు ఉచిత ధ్యాన యాప్ ను అందిస్తున్నారు. ఇది ధ్యానం గురించి ఎటువంటి అవగాహన లేని వారు కూడా సులువుగా ధ్యానం చేసేలా రూపొందించబడింది. ఎటువంటి ప్రకటనలు, లేదా రుసుము లేకుండా, అందరికీ మానసిక ఆరోగ్యాన్ని అందించడమే మిరాకిల్ ఆఫ్ మైండ్ యాప్ ఉద్దేశ్యం. ఇది తెలుగు భాషలో కూడా అందుబాటులో ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవి వర్మ మాట్లాడుతూ 300 కోట్ల మంది జనాభా రోజుకు కనీసం 7 నిమిషాల పాటు ధ్యానం చేసేలా చేయాలని సద్గురు చేపట్టిన 'మిరాకిల్ ఆఫ్ మైండ్ ఉద్యమం'లో భాగంగా ఈ పాదయాత్రను చేపడుతున్నటువంటి మిరాకిల్ ఆఫ్ మైండ్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇది నెరవేరితే, ఈ ప్రపంచం ఆనందం, ప్రేమ, పారవశ్యం, ఇంకా నిశ్చలత్వంతో నిండిపోతుంది.

ప్రతి ఒక్కరి జీవితంలో ఇది జరిగేలా మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దామని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రావణి, ఏవో సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు

- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు.
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ




**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 1:**

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01122025 నుండి 01012026 వరకు* కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) BNS 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్బంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01122025 నుండి 01012026 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) BNS 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (a )నుండి (f ) మరియు 22 (2) (a) & ( b), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01122025 ఉదయం 6:00 నుండి 01012026 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# పుట్టినరోజు సందర్బంగా ఔదర్యం చాటుకున్న తంగళ్లపల్లి రాకేష్

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 1:**

ఈరోజు 34వ పుట్టినరోజు సందర్భంగా కపిల్ చిట్ఫండ్ మేనేజర్ తంగళ్ళపల్లి రాకేష్ రక్త దానం మరియు అమ్మ పరివార్ ఆశ్రమంలో అనాథలకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా 25 కేజీల బియ్యాన్ని మరియు పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అమ్మ పరివార్ ఆశ్రమ పిల్లలు వృద్దులు రాకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మీరు ఎన్నో జరుపుకోవాలని ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమంలో మిత్రులు రెడ్డి భాస్కర్, శనిగరపు మల్లేష్, శివ, సుధీర్, తదితర మిత్ర బృందం పాల్గొనడం జరిగింది.





# రామగుండంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు పునరుద్ధరణ

- ఎంపీ గడ్డం వంశీకృష్ణ కీలక చర్యలు.

**డిడి9వార్త /పెద్దపల్లి డిసెంబర్ 1:**

రామగుండం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం గత రెండు సంవత్సరాలుగా జరుపుతున్న కృషిని మరో ముందడుగుకు తీసుకెళ్లినట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఈ విషయం పై అనేకసార్లు సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడు ని ప్రత్యక్షంగా కలిసి మాట్లాడిన విషయాన్ని ఎంపీ గుర్తుచేశారు.మొదట ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలించిన సైట్‌లో కొండలు ఉండటం, అడ్డంకులు ఉండటం వల్ల వారు ఆ లొకేషన్‌ను రిజెక్ట్ చేశారు. కానీ మేము మళ్లీ వారిని ఒత్తిడి చేసి, ప్రీఫీజిబిలిటీ స్టడీని కొత్త లొకేషన్‌పై నిర్వహించేలా చర్యలు తీసుకున్నాం.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూ. 50 లక్షలు ప్రీఫీజిబిలిటీ స్టడీ కోసం సెంటర్‌కు చెల్లించినట్లు ఎంపీ తెలిపారు. ఈ స్టడీని వేగవంతం చేయడానికి ఈరోజు కూడా సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీలో మంత్రి రామ్మోహన్ నాయుడును మరోసారి కలిసి చర్చలు జరిపినట్లు వంశీకృష్ణ వెల్లడించారు.వారు నాకు హామీ ఇచ్చారు — డిసెంబర్ 3 లేదా 4 తేదీలలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా టీమ్ రామగుండం ప్రాంతాన్ని సందర్శించి, కొత్త ల్యాండ్ సర్వే చేస్తుంది. ప్రీఫీజిబిలిటీ స్టడీ పూర్తయ్యాక భూసేకరణ, తుది నిర్ణయాలకు వెళ్లే అవకాశం ఉంటుంది," అని ఎంపీ చెప్పారు.ఎయిర్‌పోర్ట్ స్థాపన వల్ల రామగుండం, సింగరేణి ప్రాంతం, పెద్దపల్లి, మంచిర్యాల్, ఆదిలాబాద్ జిల్లాలు సహా మొత్తం పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుందని *ఎంపీ వంశీకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తీసుకొస్తుంది. అందరూ సహకరించాలి. మీ ఆశీర్వాదంతో *రామగుండంలో ఎయిర్‌పోర్ట్ వచ్చేవరకు నేను నిరంతరం కృషి చేస్తాను," అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ చెప్పారు.






# మండలంలో సర్పంచ్ ఉపసంహరణలతో పార్టీల హడావిడి

**కరకగూడెం /డిసంబర్ 1 డి డి 9.వార్త**

మండలంలో సర్పంచ్ నామినేషన్ల ఉపసంహరణ దశ మొదలయ్యాక రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ఉపసంహరణ చివరి రోజు చేరుతుండడంతో వివిధ పార్టీలు తమ బలాబలాలు, స్థానిక సమీకరణాలను పరిశీలిస్తూ అభ్యర్థులపై నిర్ణయాలు తీసుకుంటున్నాయి. కొందరు అభ్యర్థులను పోటీ నుంచి తప్పుకోవాలని ఒప్పించేందుకు పార్టీ నేతలు రాత్రింబవళ్లు పరుగు తీస్తున్నారు. గ్రామాల వారీగా నేతలు, కార్యకర్తలు గుంపులు గుంపులుగా తిరుగుతూ చర్చలు జరపడంతో ఎన్నికల కార్యాలయాల దగ్గర హడావిడి పెరిగింది. కొన్ని చోట్ల పార్టీ అంతర్గత సమన్వయం కోసం అభ్యర్థులను ఉపసంహరణ చేయించగా, మరికొన్ని గ్రామాల్లో స్వతంత్రులు పోటీదారులుగా నిలవడంతో సమీకరణాలు మారిపోయాయి. ఈ ఉపసంహరణలతో కలిగిన మార్పులు ప్రతి గ్రామంలో రాజకీయంగా కొత్త సమీకరణాలకు దారితీశాయి. మొత్తానికి సర్పంచ్ పోటీలో ఎవరు నిలుస్తారు, ఎవరు తప్పుకుంటారు అన్న ఆసక్తితో మండలంలో ఎన్నికల వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది ...

---



# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 01 ( డిడి 9 వార్త )**

పాల్వంచ,నవభారత్ లోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు పోలీసు అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. అదనపు ఎస్పీ01, డీఎస్పీ05,సిఐలు30,ఎస్సైలు62,ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు 300,హోమ్గార్డ్స్ 160 మరియు 07 స్పెషల్ పార్టీలు,02 ఏఆర్ ప్లాటున్స్ మొత్తం 900 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. సీఎం గారి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును 15 సెక్టార్లుగా విభజించి,ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు.ప్రత్యేక భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తాయన్నారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులను గమనిస్తే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని ఎస్పీ అన్నారు.తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు ఎస్పీ సూచించారు.



# పోలీస్ కిష్టయ్య వర్ధంతి ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- **తెలంగాణ ఉద్యమంలో పోలీస్ కిష్టయ్య తొలి అమరుడిగా గుర్తించాలి.**
- **తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ చోప్పరి శంకర్ ముదిరాజ్.**



**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 1:**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ పాల్గొని పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తున్న సమయంలో స్వరాష్ట్ర సహకారం కావాడానికి తాను సమిధనవుతానని,1డిసెంబర్ 2009న కామారెడ్డి పట్టణం నడుబొడ్డున తుపాకీతో కాల్చుకుని, పుట్టకొక్కుల(పోలీసు) కిష్టయ్య ముదిరాజ్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర కోసం అమరుడయ్యాడని అన్నారు. ఆయన బలిదానంతో ఉద్యమం మరింత ఉధృతమై తెలంగాణ రాష్ట్ర సాకారం అయ్యిందని శంకర్ ముదిరాజ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి అమరుడిగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని కోరారు. అలాగే ప్రతి సంవత్సరం పోలీస్ కృష్ణయ్య వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని, హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై కృష్ణయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రామగుండం ముదిరాజ్ సంఘం నాయకులు దబ్బెట శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సబ్బు మల్లయ్య ముదిరాజ్, సాగంటి శంకర్ ముదిరాజ్, పిడుగు కృష్ణ ముదిరాజ్, తూడి రాజయ్య ముదిరాజ్, శీలం శ్రీనివాస్ ముదిరాజ్, బర్ల మల్లయ్య ముదిరాజ్, పిట్టల అంజయ్య ముదిరాజ్, కేశవేని బిక్షపతి ముదిరాజ్, గుర్రం సురేష్ ముదిరాజ్, చంద్రమౌళి ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, నీలం కుమార్ ముదిరాజ్, మబ్బు వంశీ ముదిరాజ్, గుర్రం ప్రణీత్ ముదిరాజ్, శివ ముదిరాజ్, చింతల రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలతో ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేసిన వీర్ పాల్ (బ్రహ్మన్న)

**డిడి9వార్త /పెద్దపల్లి డిసెంబర్ 1:**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామంలోని మేడారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మేడారం వీర్ పాల్ ( బ్రహ్మన్న ) ప్రజాబలంతో ర్యాలీగా ప్రజల మధ్యలో కాలినడకతో వెళుతూ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది . ఈ సందర్భంగా బీర్ పాల్ బ్రాహ్మణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మేడారం గ్రామపంచాయతీ అభ్యర్థిగా నిలబెడుతున్నటువంటి ప్రజానీకానికి ఒక ప్రజాసేవకుడిగా ఉంటూ ప్రజలే నా జీవితం ప్రజా లక్ష్యమే నా జీవితం అంటూ ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చినా అన్నివేళలా మీకు ఉంటానంటూ రాజ్యాధికారం అనే స్వార్థం లేకుండా ప్రజలే నా దేవుళ్ళు ప్రజాసేవే కే అంకితం అనే నినాదంతో ముందుకు వస్తున్నానని అలాగే ప్రజలు మీరు నన్ను నమ్మి మీకు ఎలాంటి ఆపద వచ్చిన రాత్రి పగలు తేడా లేకుండా 108 కు ఫోన్ చేస్తే ఎలాగైతే మీకు అందుబాటులో ఉంటుందో అలాగే నాకు ఫోన్ చేయగానే నా కుటుంబం లాగా మీ ముందు ఉంటూ నా కుటుంబం అనే విధంగా ఆర్థికంగా కూడా ఆపదలో మిమ్మల్ని ఆదుకుంటానని చెప్తూ మీరు నా పైన నమ్మకంతో గెలిపిస్తారని ఆశీర్వదిస్తారని ఒక ప్రజా సేవకుడిలా ముందు వస్తానని గ్రామ అభివృద్ధి దయంగా ముందుకు కొనసాగుతానని ప్రభుత్వ అధికారుల నుండి కానీ ప్రజాప్రతినిధుల నుండి కానీ గ్రామం కోసం ఇలాంటి పనినైనా వారు అవునన్నా కాదన్నా తప్పకుండా గ్రామ సమస్యను పరిగ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే మీ గ్రామం సమస్యను నెరవేరుస్తానని మేడారం వీరప్పలాల్ బ్రహ్మన్న తెలిపారు.

---

# ప్రజావాణిలో తొమ్మిది ఫిర్యాదులు

- **తక్షణమే పరిష్కరించాలన్న డి శశిరేఖ**

**చందానగర్,డిసెంబర్ 1,(డిడి9 వార్త):**

చందానగర్ మున్సిపాలిటీ లో సోమవారం శశిరేఖ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తొమ్మిది ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ డి శశిరేఖ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులే స్వయంగా విని స్పందించారు. ప్రతి ఫిర్యాదు పరిష్కారం కోసం సంబంధిత శాఖలు వెంటనే పని ప్రారంభించాలని ప్రజలకు అందుబాటులో ఉండే సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు . ఈ కార్యక్రమంలో ఏఎంసీ మనికరణ్, ఎసిపి నాగిరెడ్డి, ఏఎంఒహెచ్ . కె . ఎస్ . రవి, ఇంజినీరింగ్ విభాగం శ్రీదేవి, ఎంటమాలజీ విభాగం నుండి ఆర్ . చిన్న, యూబీడీ సెక్షన్ నుండి సమీర, ఎలక్ట్రికల్ సెక్షన్ నుండి లక్ష్మి ప్రియా లు పాల్గొన్నారు.

**కార్యక్రమానికి వచ్చిన పిర్యాదుల ఈ క్రింది విధంగా ఉన్నాయి**




- టౌన్ ప్లానింగ్ : 06
- ఇంజినీరింగ్ : 02
- రెవెన్యూ : 01

మొత్తం : 09 ఫిర్యాదులు

# ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆశీర్వాదంతో నామినేషన్



- **ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన గాదె స్రవంతి-సుధాకర్.**
- **గ్రామ ప్రజలంతా మద్దతుగా భారీ ర్యాలీ.**
- **ప్రజా సంక్షేమాన్ని కోరుకునే వ్యక్తి గాదె స్రవంతి-సుధాకర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం.**

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 1:**

ఆకెనపల్లి గ్రామం అంతర్గాం మండలం ఆదివారం రోజున రామగుండం శాసనసభ్యుల మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ మనాలి ఠాకూర్ దంపతుల ఆశీర్వాచనాలతో ఎమ్మెల్యే ప్రియ శిష్యుడు గత కొంతకాలంగా సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానాన్ని చూరగొని ఎన్నో సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపుతూ గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ స్వచ్ఛందంగా తరలివచ్చిన జన సందోహం నడుమ అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గా గాదె స్రవంతి సుధాకర్ నామినేషన్ దాఖలు చేయడం జరిగినది. అనంతరం గాదె స్రవంతి సుధాకర్ మాట్లాడుతూ ఈరోజు ప్రజా బలంతోనే నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని గ్రామ ప్రజలంతా నా కుటుంబ సభ్యులని వారితో పాటే నేనని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తక్షణమే స్పందిస్తానని భారీ మెజారిటీతో గెలిపించాలని నన్ను ఆశీర్వదించడని ఈ సందర్భంగా ప్రజలను కోరడం జరిగినది. గ్రామ ప్రజానీకం మాట్లాడుతూ గాదె స్రవంతిసుధాకర్ ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని సంక్షేమ కార్యక్రమాలు నిస్సహాయులకు అందుతున్నాయని ప్రజా సమస్యలు గుర్తెరిగిన గాదె స్రవంతి సుధాకర్ సరైన అభ్యర్థి అని మేమంతా పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నామని ఇలాంటి నాయకులే మా గ్రామానికి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తేదీ: 14122025 వ రోజున జరిగే సర్పంచి ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కి సన్మానం చేసిన గుండేటి శంకర్



**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 1:**

రామగుండం నియోజవర్గ శాసనసభలు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ యంగ్ డైనమిక్ పేదల పెన్నిది. బడుగు బహీనవర్గాల ఆశ జ్యోతి మన రామగుండం నియోజకవర్గ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అన్న రామగుండానికి 1×800 పవర్ ప్లాంట్ అలాగే లింగాపూర్ ఓ సి పి 4 500ఏం డబ్ల్యూ,హైడ్రో ప్లాంట్ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కృషితో మంజూరు కావడం తొగాను అనందోఒత్సవముతో ఈరోజు రామగుండం నియోజకవర్గానికి విచేస్తున్న, మన అభివృద్ధి ప్రాదత.మక్కాన్ సింగ్ ఎమ్మెల్యే , మా ప్రాంతం నుండి స్వాగతం తెలుపుతూ.మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా నాయకులు గుండేటి శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఐటిడిఏ ఎదుటనె అద్వానంగా రహదారి



- **గుంతల్లో వాహనాలకు తప్పని తిప్పలు**
- **దుమ్ములో మునిగి తెలుతున్న వైనం**
- **దారి మల్లుతున్న కోట్లాది గిరి జనుల అభివృద్ధి నిధులు**

**ఏటూరునాగారం క్రైం**

ఐ టి డి ఏ ఎదుటనె రోడ్డు గుంతలు పడి అద్వాన్నంగా మారింది, అటు పోలీసు స్టేషన్ ఉంది రెండేళ్లు వేస్తె ఐటిడి ఏ వస్తుంది, మట్టి తారు అంతాకొట్టుకు పోయింది.పెద్ద పెద్ద గుంతలు పడిచిన్న చిన్న వాహనాలు నడవలేని విధంగా మారింది అటుపోసులు అధుకారులు గాని ఇటు ఐటిడి ఏ పీ ఓ గాని పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. పెద్దగుంతల్లో నుంచి చిన్నవాహనాలు కిందులు, మీదుల వుతు పోతుంటె ప్రయణుకులు అరచేతిలొ ప్రాణాలు పెట్టుకోవలిసి వస్తుందని ఆరోపిసితున్నారు. పిరతీరోజు పిరయణుకులతొ ఆటోలు బొలొరోలు,లారీలు, బస్సులు రద్దీగా నడుస్తున్నాయి .

**గిరిజనులభివృద్ధి నిధులు ఏమౌతు న్నట్లో,,?**

గిరిజనుల అభివృద్ధి నిధులు ఎమౌతున్నట్లని పలుగ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ప్రతీ ఏడాది. గిరిజన గ్రామాలలో రోడ్లనిర్మాణానికి కోట్ల నిధులను కేంద్ర,రాష్టప్రభుత్వాలు ఐటిడి ఏ ద్వారా కేటాయిస్తున్నారు. ఆ నిధులన్ని ఎటుపోతున్నాయి, ఏమవుతున్నాయి? అనిప్రశ్నిస్తున్నారు ప్రయణికులు వెల్లెప్రదాన హైవేరోడ్డు ఐటి డీ ఏ ,,పోలీసు స్టేషన్ ఎదుటనే రోడ్డు గోరంగా మారింది పట్టించుకోక పోవడం ఏమాత్రం బాగాలేదంటున్నారు .రోడ్లు బాగు చేసెందుకు కోట్లనిధులు విడుదల చేయడం చేస్తున్నారు ఈనిధులన్ని రోడ్లపేరుతొ దారిమల్లుతున్నాయనె విమర్శలు వస్తున్నాయి గిరిజన గ్రామాలలో రోడ్డు గుంతలు పడి అట్లాగే ఉంటున్నాయి,

**అక్కడికి వెల్లగానె ప్రాణాలు అరచెతిలొ పెట్టుకోవాల్సిందే?**

చిన్న చిన్న వాహనాలలో అక్కడికి వెల్లగానె అరచేతిలొ ప్రాణాలు పెట్టుకోవల్సిందె అంటున్నారు, గుంతలు పడిరాళ్లు తేలిన భయంకరంగా మారింది, కళ్లముందే కనిపిస్తుంది. మాకెందుకు లె అనెవిధంగా అధికారులు వెల్లుతున్నారు. కాని ఈ రెండుశాఖల అధికారులు ఎవరైన పట్టించుకుని గుంతల్లొ మొరం పోపిద్దామనె ఆలోచనె అధికారులకు రాకపోవడం ఎంతనిర్లక్షచేయడం తెలుస్తుందంటున్నారు.ప్రమాదకరంగా మారిన ఆ గుంతలు అడుగడుగున ఏర్పడటం ఎంతదారుణంగా ఉన్నాయె అంటున్నారు.

# మూడో వార్డుకు నామినేషన్ వేసిన భద్రయ్య




**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా మల్లంపల్లి మండలం లోని పందికుంట గ్రామపంచాయతీ మూడో వార్డుకు టిఆర్ఎస్ అభ్యర్థి గడ్డం భద్రయ్య తన అనుచరగనంతో సోమవారం లాంచనంగా నామినేషన్ వేయడం జరిగింది. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ గ్రామస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# భద్రాచలం ఐటీడీఏలో "గిరిజన దర్బార్" లో పోడు భూములు, స్వయం ఉపాధిపై అధిక అర్జీలు

**భద్రాచలం, డిసెంబర్ 01 (డిడి9 వార్త)**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐటీడీఏలో నిర్వహించిన గిరిజన దర్బార్కు పెద్ద సంఖ్యలో అర్జీలు వచ్చాయని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ తెలిపారు. సోమవారం నాడు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అందుబాటులో లేక పోవడంతో డేవిడ్ రాజ్ గిరిజనుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల మోడల్ కోడ్ అమలులో ఉన్నందున సమస్యలకు సంబంధించిన అర్జీలను మాత్రమే స్వీకరించినట్లు ఆయన స్పష్టం చేశారు.

ఈ దర్బార్‌లో అధిక శాతం మంది గిరిజనులు పోడు భూముల పట్టాలు, వాటిని ఆన్‌లైన్ చేయించడం, గిరి వికాసం పథకం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోర్లు, మోటార్లు ఇప్పించడం, స్వయం ఉపాధి, ఆర్థిక వెసులుబాటు, రోడ్డు సౌకర్యం, సోలార్ విద్యుత్, పెన్షన్లు, అలాగే దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం కోసం ఆర్థిక సహాయం వంటి సమస్యలపై అర్జీలు సమర్పించారు. అర్జీలన్నింటినీ ప్రత్యేక రిజిస్టర్, ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తున్నామని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని డేవిడ్ రాజ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, కొండరెడ్ల విభాగం అధికారి గన్యా, మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీపీ

- **సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి.**
- **పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా.**

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 1:**

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఈరోజు మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంజపడుగు, రచ్చపల్లి గ్రామాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడి పరిసరాలను సమీక్షించి శాంతిభద్రతల పరంగా తీసుకోవాల్సిన పలు సూచనలను గుర్తించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అవసరమైన అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. ప్రజలు భయభ్రాంతి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించే వాతావరణం కల్పించడానికి, పోలింగ్ రోజు ఎలాంటి అక్రమాలు, ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరు భయభ్రాంతులు లేకుండా ఓటు హక్కును స్వేచ్ఛ గా వినియోగించుకునేలా పోలీస్ తరుపున అన్ని భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని చట్టవ్యతిరేక చర్యలు ఎవరు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ తెలిపారు. స్థానిక ప్రజలకు, అన్ని పార్టీల కార్యకర్తలకు శాంతి భద్రతలు, చట్టపరమైన నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంథని సిఐ బి రాజు , మంథని ఎస్ ఐ రమేష్, సాగర్ పాల్గొన్నారు.






# మణుగూరు డిపోలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..

- **దీక్షా శిబిరాన్ని సందర్శించిన నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు...**

**మణుగూరు.డిసెంబర్1, (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు టి జి ఎస్ ఆర్ టి సి డిపో లోని కార్మికులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఈరోజుతో పదవ రోజుకు చేరుకున్నాయి. తమ ప్రధాన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిపో మేనేజరు కి సమర్పించి పది రోజులు కావస్తున్నా యాజమాన్యం నుండి ఎటువంటి స్పందన,సమాచారం గానీ రాకపోవడం బాధాకరం అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

**కార్మికుల ప్రధాన డిమాండ్ లు:-**

1.మణుగూరు గోదావరి ఖని సర్వీసు ను మరల కండక్టర్ తో నడిచే ఎక్స్ ప్రెస్ సర్వీస్ గా పునరుద్ధరించడం

2.మణుగూరు గోదావరి ఖని సర్వీసు ను సూపర్ లక్సరీ రూపంలో సింగిల్ డ్రైవర్ తో నడపడం వలన ఓ ఆర్/ఈ పి కె 30 లోపు పడిపోయి సర్వీస్ తీవ్ర నష్టాల్లో ఉంది.

3.కార్మికులను వేదనలకు గురి చేస్తున్న చాట్ బుకింగ్ ఎ డి సి ను చాట్ బుకింగ్ దగ్గర నుండి మార్చాలి.

4. రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతుంటే సింగిల్ డ్రైవర్ సర్వీసు కు (మణుగూరు గోదావరి ఖని)వెళ్లవలసిందే అని డిపో మేనేజరు డ్రైవర్ ను బలవంత పెట్టడం సరైనది కాదు.

5. మహాలక్ష్మి పథకం అమలు వలన డ్రైవర్లు కండక్టర్లు తీవ్ర శారీరక, మానసిక వత్తిడిని ఎదుర్కొంటున్నారు.

ఈ సమస్యలు సిబ్బంది భద్రత,ఆరోగ్యం,ప్రయాణికుల సేవా ప్రమాణాలపై నేరుగా ప్రభావం చూపుతున్నాయని యాజమాన్యం వెంటనే చర్య తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. పైన పేర్కొన్న ప్రధాన సమస్యలతో కార్మిక సంఘాల జె ఎ సి ఆధ్వర్యంలో గత పది రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నా కనీసం యాజమాన్యం గానీ,రాజకీయ పక్షాలు గానీ తమ గోడును పట్టించుకోకపోవడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈరోజు దీక్షా శిబిరాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కె వి రావు,పుచ్చకాయల శంకర్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి వారు చేస్తున్న రిలే నిరాహారదీక్షలకు తమ సంఘీభావం తెలియచేసి,కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని మాట ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

ఈరోజు పదవ రోజు సందర్భంగా దీక్షలో పాల్గొన్న జె ఎ సి నాయకులు ఎల్ వి రెడ్డి, ఎస్ ఆర్ బాబు, పి అచ్యుత్ రావు, బి సర్వయ్య, బి వెంకన్న, ఆర్ సైదులు, ఎ కృష్ణ, కె వి రామారావు, పి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దిత్వా"తుఫాన్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు భారీ వర్షసూచన..

- **పలు ప్రాంతాల్లో భారీ వర్షా లు కురిసే అవకాశం..**
- **రైతన్నలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం..**

**మణుగూరు.డిసెంబర్1, (డి డి 9వార్త)**

దిత్వా తుఫాన్ ప్రభావం కారణంగా డిసెంబర్ 2నుండి డిసెంబర్ 5 వరకు తీవ్ర వర్షప్రభావం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం,సూర్యాపేట,నల్లగొండ జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రానున్న 3 రోజులు చలిగాలులు అదికంగా వీచే అవకాశం ఉందని, వర్షాలు,చలిగాలుల నేపద్యంలో ప్రజలు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# చిన్నారి హత్య కేసు చేధించి.నిందితుల అరెస్ట్

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 1:**



రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి బాలిక మిస్సింగ్, హత్య కేసు ఛేదించడం లో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు, మంచిర్యాల ఏసీపీ ఆర్ . ప్రకాష్ ఆధ్వర్యం లో నాలుగు బృందాలు సీఐ లక్షెట్టిపేట రమణమూర్తి , ఎస్ ఐ దండేపల్లి తాహేశీనుద్దీన్,లక్షెట్టిపేట సురేష్, ఎస్ ఐ జన్నారం అనూష ఆధ్వర్యంలో టీమ్ దర్యాప్తు లో భాగంగా తేదీ:27112025 న ప్రొద్దున బాధితురాలి శవం కొక్కెర మల్లయ్య బావిలో తేలిందని తెలియగా శనిగారపు బాపు మరియు ఉపారపు సతీష్ ఫోన్ మాట్లాడుకొని కలిసి దూరంగా ఎక్కడికైనా పారిపోదామని వాళ్ళు ఇద్దరు ద్వారకా గ్రామ శివారులో కలుసుకొని వారి యొక్క మోటార్ సైకిళ్ళ పై మాదాపూర్ నుండి మ్యాదరిపేట వైపు వచ్చేటప్పుడు ఈరోజు అనగా తేదీ 01/12/2025 రోజున మాదాపూర్ లోని శ్రీ సిద్ధి వినాయక హనుమాన్ టెంపుల్ మాదాపూర్ రోడ్డు వద్ద పోలీస్ వారు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేయడం జరిగింది. నిందితుల వద్ద నుండి యొక్క 2 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్ళు, బట్టలు, 2ఖాళి క్వార్టర్ మద్యం సీసాలు, హుల్కి ఫుల్కి చిప్స్ పాకెట్ మరియు బాధితురాలి 2 గాజులు, ఒక పట్టాగొలుసు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**నిందితుల వివరాలు.**

శనిగారపు బాపు , S/O పోశమ్ , వయస్సు 52 సం//లు, కులం : SC మాదిగ , గ్రామం: నంబాల , దండేపల్లి మండలం, మంచిర్యాల జిల్లా. ఉపారపు సతీష్ @ సత్తయ్య s /o మొండి, 40 సం 'లు కులం : SC మాదిగ, గ్రామం: నంబాల , దండేపల్లి మండలం. మంచిర్యాల జిల్లా.

**వివరాల్లోకి వెళితే.**

ముద్దాయిలు ఇద్దరు నంబాల గ్రామ SC కాలనీ కి చెందిన వారు. బ్యాండ్ పని చేసుకుంటూ జీవిస్తారు. శనిగారపు బాపు కి 20 సం ల క్రితం పెళ్లి జరిగినది. సుమారు 06 సం ల క్రితం అతని బార్య చనిపోయింది. తన కూతురు కొడుకు కూడా అతన్ని వధిలేశారు. ఉపారపు సతీష్ అనునతనికి కూడా గత 5 సం సం ల క్రితం పెండ్లి జరిగి, పెండ్లి అయిన 2 సంసం. ల తర్వాత అతనికి తన బార్యతో విడాకులు అయినది. తేదీ: 24/11/2025 రోజున శనిగారపు బాపు, ఉప్పారపు సతీష్ ఇద్దరు కలిసి బయట చింత చెట్టు కింద ఆడుకుంటున్న బాదితురాలిని నోరు మూసి ఎత్తుకొని దగ్గర లో పత్తి చేనులో క్రింద పండబెట్టి ఒకరి తర్వాత ఒకరు బాధితురాలిని బలవంతగా అనుభవించినారు. బాధితురాలితో బలవంతగా కామ కోరిక తీర్చుకున్న తర్వాత బాధితురాలిని బయటకు వస్తే ఎవరకైనా చెప్పుతదనే భయంతో ఆమెను చంపాలనే ఉద్దేశ్యంతో ఆమె గొంతు దగ్గర గట్టిగా నొక్కి, తర్వాత ప్రక్కనే ఉన్న కొక్కెర హరీష్ వాళ్ళ యొక్క వ్యవసాయ బావిలో పడేసినారు. ఈ కేసు ఛేదించడం లో కృషి చేసిన మంచిర్యాల ఏసీపీ ఆర్ . ప్రకాష్ ఆధ్వర్యం లో నాలుగు బృందాలు సీఐ లక్షెట్టిపేట రమణమూర్తి , ఎస్ ఐ దండేపల్లి తాహేశీనుద్దీన్,లక్షెట్టిపేట సురేష్, ఎస్ ఐ జన్నారం అనూష , హెడ్ కానిస్టేబుళ్లు గౌస్, గంగ నాయక్, వసంత్, జహీర్, ఆనంద్ మరియు కానిస్టేబుళ్లు లను డీసీపీ అభినందించారు.

# ఏటూరునాగారం సర్పంచ్ అభ్యర్థిగా కాకులమర్రి శ్రీలత

- **ప్రజా సేవ కోసమే పోటీ చేస్తా**
- **డ్రైనేజీ, కోతుల బెడద సమస్యలపై పోరాటం చేస్తా: శ్రీలత ధీమా**
- **బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌పై ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు విమర్శ**

**ఏటూరునాగారం, డిసెంబర్ 1 (డి డి 9 వార్త)**

ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా కాకులమర్రి శ్రీలత రంగంలోకి దిగారు. ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతోనే తాను ఎన్నికల బరిలో ఉన్నానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**ప్రజల కోరిక మేరకే పోటీ:**

ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ అభ్యర్థి శ్రీలత, తమ కుటుంబం గతంలో చేసిన సేవలను గుర్తించి, ప్రజలు, యువకులు అనేకమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయాలని కోరడంతోనే తాను బరిలో నిలిచానని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తన దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలను ఆమె ప్రస్తావించారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలో కోతుల బెడద పెరిగిపోయి చిన్నపిల్లలు, ప్రజలపై దాడులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. మానసపల్లి రైతులు 5 కిలోమీటర్లు దూరం వెళ్లకుండా, దగ్గరి మార్గంలో వాగుపై వంతెన నిర్మాణం అవసరం ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన బస్ డిపో పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని, వెంటనే నిర్మాణం చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. తమ మామగారు చక్రధర్ రావు, వారి తండ్రి గోపాల్ రావు సర్పంచ్‌లుగా విశేష సేవ చేశారని, తన భర్త లక్ష్మణ్ బాబు పేదలకు అండగా నిలిచి ధైర్యం కల్పించారని శ్రీలత గుర్తుచేశారు. రాజకీయాల కోసం కాకుండా, ప్రజాసేవ కోసమే తమ కుటుంబం పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తరఫున 16 వార్డు మెంబర్లను గెలిపించుకొని, సర్పంచ్‌గా అత్యధిక మెజార్టీతో విజయం సాధించి, ఏటూరునాగారం పంచాయతీని రాష్ట్రంలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు.

**బీసీలను మోసం చేసిన కాంగ్రెస్:**

ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ... సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా మోసం చేసిందని, మెజార్టీ బీసీ వర్గం ఓటుతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని అన్నారు. గ్రామపంచాయతీ జనరల్ అయిన సందర్భంగా ప్రజల కోరిక మేరకే శ్రీలతను సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టామని, ఆమె తప్పక గెలుస్తారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలోనే అనేక రోడ్లు, రెవెన్యూ కేంద్రం మంజూరయ్యాయని, ఇప్పటి ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు.

ఈ ప్రెస్ మీట్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# గ్రామపంచాయతీలో ప్రజలు ఎదురుచూస్తున్న ప్రశ్న. ... ?

- **ఎలాంటి హామీలు ఇస్తారు..**
- **నెరవేరుస్తారా, లేక. నీటి మీద బుడగల.**

**మణుగూరు/ డిసెంబర్ 1 (డి డి 9 వార్త)**

..

మండలంలో సర్పంచ్‌లు ప్రజలకు ఇచ్చే హామీలు సాధారణంగా గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాలపై ఆధారపడి ఉంటాయి. ప్రధానంగా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందుచూపుతో హామీలు ప్రకటిస్తారు. గ్రామంలో రోడ్ల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి లైటింగ్ ఏర్పాటు, పారిశుధ్య చర్యలు బలోపేతం వంటి అంశాలు ప్రధాన హామీలుగా ఉంటాయి. అలాగే పేదలకు గృహాలు, మహిళా శక్తీకరణ కార్యక్రమాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పథకాలు ప్రవేశపెట్టేలా చర్చలు సాగుతాయి. రైతుల కోసం సబ్సిడీలు, నీటి పారుదల సదుపాయాలు, కాలువల శుభ్రీకరణ వంటి అంశాలు కూడా హామీల జాబితాలో ఉంటాయి. గ్రామంలో విద్య, వైద్యసేవలను విస్తరించేందుకు ఆంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బలోపేతం చేయాలని సర్పంచ్‌లు వాగ్దానం చేస్తారు. మొత్తం గా ప్రజా సమస్యలను పరిష్కరించేలా పారదర్శక పాలన, గ్రామాభివృద్ధి కలపడం ప్రధాన లక్ష్యంగా హామీలు ఇస్తారు....

**సర్పంచ్ లు ఇచ్చే హామీలు మాటలకే పరిమితమా, అమల్లోకి వస్తాయా ప్రజల అనుమానాలు...?**

సర్పంచ్‌లు ప్రతి ఎన్నికల్లో గ్రామ అభివృద్ధి కోసం అనేక హామీలు ఇస్తూ ప్రజల్లో భారీ ఆశలు రేకెత్తిస్తారు. రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యలు, కాలువల శుభ్రత, వీధి లైట్ల ఏర్పాటు, పేదలకు గృహాలు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి హామీలు ఆకట్టుకునేలా ప్రకటిస్తారు. కానీ ఇవి ఎంతవరకు అమలు అవుతాయి అనే ప్రశ్న మాత్రం ప్రతి గ్రామంలో వినిపిస్తోంది.




ఎన్నికలు పూర్తయ్యాక కొన్ని హామీలు నెరవేర్చినా, చాలా వరకు మాటలకే పరిమితమవుతుండటంతో ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయి. నిధుల కొరత, రాజకీయ ఒత్తిడులు, అధికార యంత్రాంగాల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పనులు ఆలస్యం అవుతాయి. దీంతో "ఇచ్చిన హామీలు నిలబడతాయా? లేక మరోసారి గాలికే వదిలేస్తారా?" అనే ప్రశ్న ప్రజలను వెంటాడుతోంది. పారదర్శక పాలనతో, చెప్పిన మాటకు నిలబడే సర్పంచ్‌ల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

**గ్రామ పంచాయతీ లో సర్పంచ్ని ఎన్నుకునే అధకారం ప్రజలకు మాత్రమే....**

గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌ను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రజల చేతుల్లోనే ఉంది. కేవలం హామీలు చెప్పేవారిని కాదు, గ్రామ అభివృద్ధి కోసం నిజంగా పనిచేసే నాయకుడిని గుర్తించి ఎంచుకోవడం ఎంతో ముఖ్యం. ఎన్నికల సమయంలో అందరూ పెద్ద పెద్ద మాటలు చెబుతారు, కానీ గతంలో చేసిన పనులు, గ్రామ సమస్యలను ఎలా ఎదుర్కొన్నారు, ప్రజలతో ఎలా మమేకమవుతారు అన్నది అసలు ప్రమాణం.

పార్టీ లేదా వ్యక్తిగత ప్రయోజనాల కంటే గ్రామ భవిష్యత్తే ముఖ్యమని భావించే నాయకుడిని ఎన్నుకోవాలి. అభివృద్ధి పట్ల నిబద్ధత, పారదర్శకత, ప్రజల మాట వినగల స్వభావం, సమస్యలను వెంటనే పరిష్కరించే ధోరణి ఉన్న వ్యక్తినే సర్పంచ్‌గా నిలబెట్టాలి.

ఎవరు వచ్చి గ్రామాన్ని ముందుకు నడిపించగలరు? ఎవరు నిజంగా మీ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తారు? మీ రోజువారీ సమస్యలతో నిలబడే నాయకుడు ఎవరో మీరు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి. మీ ఓటు విలువైనది—అది మీ గ్రామ అభివృద్ధి దిశను నిర్ణయిస్తుంది.... మీ ఓటు అమూల్యమైనది..

# అంబేద్కర్ భవన్ నిర్మాణం పూర్తి చేస్తా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్

**భద్రాచలం, డిసెంబర్ 01 (డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీలో గత 25 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ఒక్క సంవత్సరంలోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని భద్రాచలం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ హామీ ఇచ్చారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం గతంలో తాను, మిత్రులు కలిసి నిరాహార దీక్ష చేసి అప్పటి శాసనసభ్యులు సున్నం రాజయ్య ద్వారా నిధులు సాధించినట్లు తెలిపారు. అయితే, టీఆర్ఎస్, కాంగ్రెస్ వంటి పార్టీలకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లే ఈ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

"అంబేద్కర్ భవన్ అసంపూర్తిగా ఉండటం బాబాసాహెబ్‌కు అవమానం కలిగించే విధంగా ఉంది. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో నాకు ఒక్క అవకాశం ఇవ్వండి, ఏడాదిలోపు భవన్ నిర్మాణం పూర్తి చేసి, అతి తక్కువ ఖర్చుతో అన్ని కార్యక్రమాలు నిర్వహించుకునేలా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాను" అని ప్రదీప్ కుమార్ భద్రాచలం ప్రజలను కోరారు.

## పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

# సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో**
**డిసెంబర్ 1 ( డిడి9 వార్త)**

గ్రామ పంచాయతీ ఎన్నికలు పక్కడిబందిగా నిర్వహించాలి అని సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంలో, జిల్లా ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్, గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి, ఎలక్షన్ ఎక్సపెన్దిచర్ పరిశీలకురాలు లావణ్యతో కలిసి, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, ఏ ఓ లు, ఏ ఈ ఓ లతో సమావేశమై ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణ, భద్రతా చర్యలు, పోలింగ్‌కు సంబంధించిన అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నోడల్ అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు అన్ని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి, ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలి అని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లను క్రమానుగుణంగా పరిశీలించాలని, అన్ని శాఖలు సమన్వయం గా పనిచేయాలని ఆయన స్పష్టంగా ఆదేశించారు. మొదటి దశ నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసుకుని, రెండవ దశ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

పోలింగ్ రోజు, ముందురోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పటిష్ట భద్రత, మద్యం నియంత్రణ, పోలింగ్ నిర్వహణలో తగిన సమగ్రత కోసం వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై కూడా సవివరమైన సూచనలు అందించారు. అన్ని కార్యకలాపాలు తగిన విధంగా కొనసాగుతున్నాయా అని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు తక్షణమే పరిష్కరించబడేలా అధికారులకు ఆదేశించారు.రోజు వారి నివేదికలు క్రమం తప్పకుండ సమయానసారం అందించాలని అన్నారు.

ఎలక్షన్ వ్యయ పరిశీలకురాలు లావణ్య మాట్లాడుతూ, అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా కట్టుదిట్టమైన నియంత్రణ చర్యలు అమలు చేయాలని, ఎఫ్ఎస్ఈ (ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్) మరియు ఎస్ఎస్ఈ (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్) బృందాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహించమని సూచించారు. అభ్యర్థుల ఖర్చులు, పత్రికా ప్రచారం, సోషల్ మీడియా వ్యూహాలు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశం లో సిపిఓ సంజీవరావు, ఇన్చార్జి డిపిఓ సుధీర్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి, ఏవోలు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.





# కూటమి అభ్యర్థి నామినేషన్ రద్దుపై ఆ పార్టీల ఆగ్రహం

- **నామినేషన్ రద్దు అంతా మోసపూరితం అంటున్న నేతలు**
- **మూడుసార్లు పరిశీలించి సరిగా ఉందన్నారు... ఆపై రద్దు చేసేరు**
- **అధికారుల తీరుపై మూడు పార్టీల అభ్యంతరం**
- **అన్నీ పత్రాలు సమర్పించినా న్యాయం జరగలేదంటూ ఆరోపణలు**
- **న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని నాయకుల హెచ్చరిక**
- **అధికారుల తీరుపై ఆగ్రహం**
- **నామినేషన్ తిరస్కరణపై అనుమానాలు**
- **ఉన్నతాధికారులకు ఫిర్యాదు**

**భద్రాచలం, డిసెంబర్ 01 (డిడి9 వార్త)**

భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల మద్దతుతో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి హరిశ్చంద్ర నాయక్ నామినేషన్ రద్దుపై మూడు ప్రధాన పార్టీలు తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశాయి. అవసరమైన అన్ని పత్రాలు సమర్పించినా, అధికారులు ముందే 'అన్నీ సరిగా ఉన్నాయి' అని ధ్రువీకరించినా.. చివరి నిమిషంలో నామినేషన్‌ను తిరస్కరించడంపై నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో అధికారుల తీరుపై నాయకులు మీడియాకు వివరణ ఇచ్చారు. నామినేషన్ దాఖలు సమయంలో ఐటీ రిటర్నులు, ఆస్తి వివరాలు సహా ఎన్నికల నియమావళి ప్రకారం అవసరమైన పత్రాలన్నింటినీ సమర్పించామని తెలిపారు. అధికారులు కూడా మూడు విడతల్లో పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, ఎటువంటి లోపాలు లేవని, "పూర్తిగా సరి" అని స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. అయితే, రాత్రి 8 గంటల సమయంలో అకస్మాత్తుగా మైక్ ద్వారా హరిశ్చంద్ర నాయక్ నామినేషన్‌ను రద్దు చేసినట్లు ప్రకటించడంపై నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఉదయం నుంచి మూడు సార్లు పరిశీలించి లోపం లేదని చెప్పిన అధికారులు, రాత్రి వేళ అకస్మాత్తుగా ఏ కారణంతో రిజెక్ట్ చేశారో అర్థం కావడం లేదు. ఇది పూర్తిగా ఏకపక్ష నిర్ణయం" అని ఆరోపించారు. ఈ అనూహ్య పరిణామంపై వెంటనే అప్రమత్తమైన మూడు పార్టీల నాయకులు ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఉన్నతాధికారులకు తక్షణమే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కుంజా ధర్మారావు, టీడీపీ నేతలు కొడాలి శ్రీనివాస్, కుంచాల రాజారామ్, తాళ్లూరి చిట్టిబాబు, అబ్బినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నామినేషన్ రద్దుపై న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని మూడు పార్టీల నాయకులు స్పష్టం చేశారు.

